జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 16 సంచిక 138 విశాఖపట్నం గురువారం 11 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00


# ఏపీలో రాజకీయ వేడి..

## ఎన్నికల కమిషన్‌కు పోటాపోటీ ఫిర్యాదులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఇప్పటికే గత నెలలో ఒకసారి రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతినిధుల బృందం రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటర్ జాబితాలో అక్రమాలు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని తెలిపారు. నకిలీ మద్యం, నగదు అక్రమ రవాణా, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని అవసరమైన చోట చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాల వారీగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు, ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన వసతులపైనా పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డితో పాటు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డితోనూ భేటీ అయ్యారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతోనూ సమావేశమై ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో రెండు రోజులపాటు జరిగిన సమావేశాల్లో కీలక ఆదేశాలు జారీ చేశారు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు. తాజాగా మరోసారి రాష్ట్రంలో పర్యటిస్తున్నారు ఈసీఐ అధికారులు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలో విజయవాడ వచ్చిన అధికారుల బృందం రెండు రోజులపాటు కీలక సమావేశాలు నిర్వహిస్తోంది. మొదటి రోజు రాజకీయ పార్టీల నేతల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. టీడీపీ–జనసేనతో పాటు వైఎస్సార్సీపీ పోటాపోటీ ఫిర్యాదులు చేశారు.

**జనసేన పార్టీకి గ్లాస్ గుర్తు కేటాయింపుపై వైసీపీ ఫిర్యాదు..**

విజయవాడలోని ఒక ప్రముఖ హొటల్‌లో కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు రెండు రోజులపాటు కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు ఎన్నికల సంఘం అధికారులు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌తో పాటు ఎలక్షన్ కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ సమావేశమయ్యారు. టీడీపీ–జనసేన నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఈసీని కలిసి ఫిర్యాదు చేశారు. అటు అధికార వైఎస్సార్సీపీ నుంచి ఎంపీలు విజయసాయిరెడ్డి, మార్గాని భరత్‌లు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేశారు. మొత్తం ఆరు అంశాలపై ఈసీకి నివేదిక ఇచ్చారు వైసీఒఈ నేతలు. జనసేన పార్టీకి గుర్తింపు లేకపోయినా ఎందుకు ఆహ్వానించారాని ఎన్నికల సంఘం ప్రతినిధులను వైసీపీ నేతలు అడిగారు.

## ఆల్ తెలుగు ప్రజా పార్టీ పరిశీలకులను నియమించిన ఏటిపిపి సిడబ్ల్యూసి మెంబర్ నేరేళ్ల కోటేశ్వరరావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం కోసం, బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయడం, ప్రతీ కుటుంబాన్ని లక్షాధికారి చేయడమే లక్ష్యంగా ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ తమ రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలకులను పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆదేశానుసారం నియమించినట్లు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నేరెళ్ల కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమితులైన పార్టీ పరిశీలకులు రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వారి పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జిలను, అలాగే మండల స్థాయి ఇంచార్జిలను, ఎం.పీ.టీ.సీ., జడ్ పి టి సీ స్థాయి కమిటీ లను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. తద్వారా పార్టీ ఆశయాలు, పార్టీ మేనిఫెస్టోలో వెల్లడించిన 12 గ్యారెంటీలను 9 ప్రగతివరాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరే విధంగా 12 గ్యారంటీలు తమ పార్టీ సంకల్పం అని బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి – ప్రతి కుటుంబాన్నీ లక్షలాధికారులు చేయటం– అవినీతి రహిత పాలన అందించడం మన లక్ష్యం అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఇంటి గడప తట్టి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

## అది ఆర్ఎస్ఎస్/బిజెపిల ఈవెంట్: కాంగ్రెస్



న్యూఢిల్లీ : అయోధ్యలో జరగనున్న ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావడం లేదని కాంగ్రెస్ బుధవారం ప్రకటించింది. ఇది పూర్తిగా "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)/ బిజెపి"ల రాజకీయ కార్యక్రమని అభివర్ణించింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీలతో పాటు లోక్‌సభ ప్రతిపక్షనేత అధిర్ రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందినట్లు సమాచారం. మతం అనేది వ్యక్తిగత అంశం. కానీ ఆర్ఎస్ఎస్ / బిజెపిలు అయోధ్య నిర్మాణాన్ని రాజకీయంగా మార్చాయని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శించారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బిజెపి అసంపూర్తిగా ఉన్న ఆలయాన్ని ప్రారంభిస్తోందని ధ్వజమెత్తారు. 2019 సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి, శ్రీరాముని గౌరవించే లక్షలాది మంది ప్రజల మనోభావాలను గౌరవిస్తూ.. మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, అధిర్ రంజన్ చౌదరిలు గౌరవపూర్వకంగా బిజెపి/ఆర్ఎస్ఎస్ ఆహ్వానాన్ని తిరస్కరించారని జైరాం రమేష్ స్పష్టం చేశారు.

## రెండు చోట్ల ఓట్లు ఉంటే క్రిమినల్ చర్యలు: సీఈసీ రాజీవ్ కుమార్



విజయవాడ: ఎవరైనా రెండు ప్రాంతాల్లో ఓట్లు కలిగి ఉంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) రాజీవ్ కుమార్ హెచ్చరించారు. 2024 పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన మొదటి సమావేశాన్ని విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సన్నద్ధతపై సంబంధిత భాగస్వామ్యులు అందరితో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించేలా ముందుకెళ్తున్నామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి అనేక ఫిర్యాదులు అందాయని, ఓటరు జాబితాలో తొలగింపులు, చేర్పులు విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారని వివరించారు. ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలిచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 1.99 కోట్లు, మహిళలు 2.07 కోట్లు ఉన్నారని వివరించారు. ఎస్ఎస్ఆర్ విడుదలకు ముందు ఎక్కడైనా ఓటర్‌గా రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## పవన్ కళ్యాణ్‌తో క్రికెటర్ అంబటి రాయుడు భేటీ



అమరావతి: ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. రాయుడు మంగళగిరి జననసేన పార్టీ ఆఫీస్‌కి వెళ్లారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో అంబటి రాయుడు భేటీ అయ్యారు. ఇరువురి మధ్య చర్చలు జరుగుతున్నాయని జనసేన వర్గాలు తెలిపాయి. పవన్ కళ్యాణ్‌ని అంబటి రాయుడు మర్యాదపూర్వకంగా కలిశారా.. లేదంటే జనసేనలో చేరుతున్నారా అన్న కోణంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే అంబటి రాయుడు ఇటీవలే వైసీపీకి రాజీనామా చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పది రోజుల్లోనే అంబటి రాయుడు ఆ పార్టీ నుండి బయటకు వచ్చారు. పవన్ కళ్యాణ్ తో ఆయన భేటీ కావడంతో జనసేన పార్టీలో చేరే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

# జగన్‌తో కేశినేని భేటి..

## త్వరలో వైసీపీలో చేరతానన్న ఎంపీ..



తాడేపల్లి : టీడీపీ కోసం చాలా కష్టపడ్డానని ఎంపీ కేశినేని తెలిపారు. పార్టీ కోసం తన సొంత వ్యాపారాలను పక్కన బెట్టినట్లు తెలిపారు. సొంత వ్యాపారాల కంటే పార్టీయే ముఖ్యమని పని చేసినట్లు చెప్పారు. టీడీపీ కోసం ఆస్తులు అమ్ముకున్నానని, వ్యాపారాలు వదులుకున్నానని అన్నారు. బాబు పాదయాత్ర, స్థానిక సంస్థల ఎన్నికలను తన భుజంపై మోశానని, పార్టీ కోసం, ప్రజల కోసం నిజాయితీగా కష్టపడ్డానని తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడితో ప్రెస్‌మీట్ పెట్టించి తనను తిట్టించారని కేశినేని నాని ఆవేదన వ్యక్తం చేశారు. తనను చెప్పుతీసుకొని కొడతానని ఓ క్యారెక్టర్‌లెస్ వ్యక్తి తిట్టినా పార్టీ స్పందిచలేదని వాపోయారు. తనను గొట్టంగాడు అన్నా భరించానని పేర్కొన్నారు. విజయవాడ మేయర్ అభ్యర్థిగా శ్వేతను చంద్రబాబాబే నిర్ణయించారని.. ఆయన మూడు రోజులు అడిగితేనే శ్వేత ముందుకొచ్చిందని తెలిపారు. ఆ తర్వాతే ప్రెస్‌మీట్ పెట్టించి తనను బాబు తిట్టించారని గుర్తు చేశారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS — SNEHA CLUB — PAY BACK TO SOCIETY

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS — 23 YEARS CELEBRATIONS

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 91 Days - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days - 1 Year | 9.25% | 9.75% |
| 1Year - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | 12.00% | 12.50% |
| Saving Bank A/C | 5.00% | 5.00% |
| Recurring deposit | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

# 36.54 కోట్ల మంచినీటి పథకాన్ని ప్రారంభించిన గ్రంధి



భీమవరం, జనవరి 10 ప్రజాపాలన ప్రతినిధి :భీమవరం పట్టణంలో త్రాగునీటి సమస్య లేకుండా మూడు లక్షల మంది ప్రజలకు ఒకే సమయంలో త్రాగునీరు సరఫరా చేయడంతో పాటు ప్రతిరోజు పట్టణ ప్రజలకు సరఫరా చేసే ఒక కోటి 70 లక్షల లీటర్ల నీటి సామర్థ్యాన్ని మూడు కోట్ల 50 లక్షల లీటర్ల వరకు పెంచుతూ రూ 37 కోట్లతో నిర్మించిన బృహత్తర మంచినీటి పథకాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ఏడాది క్రిందట ప్రారంభం కావలసి ఉందని గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఇప్పుడు ప్రారంభించడం జరిగిందని అన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పట్టణ ప్రజలు కొన్ని వార్డులలో మంచినీటి ట్యాంకర్ల కోసం బిందెలు పట్టుకుని లైనులో నిలబడేవారని ఆపరిస్థితిని దృష్టిలో పెట్టుకుని126 ఎకరాల భూమిని సేకరించి 66 ఎకరాలలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో 9 కోట్ల నిధులతో భారీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించడం వల్ల చాలా వరకు త్రాగునీటి సమస్యను అరికట్టడం జరిగిందని అన్నారు. 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే పట్టణంలో త్రాగునీటి సమస్యపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతిరోజు కోటి 70 లక్షల లీటర్ల వరకు మంచినీటిని అందించడం వల్ల శివారు ప్రాంతాలకు తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 37 కోట్ల నిధులతో బృహత్తరం మంచినీటి పథకాన్ని చేపట్టడం జరిగిందని ఇకనుండి పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య అనేది ఉండదని ఆయన స్పష్టం చేశారు. అమృత పథకంలో మరో 48 కోట్ల నిధులు మంజూరయ్యాయని 2053 నాటికి పట్టణంలో పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకుని అదనపు ఓహెచ్ఆర్లను, పైపులైన్లను నిర్మించడానికి డిజైన్ తయారు చేస్తున్నామని అన్నారు. అమృత పథకంలో 4,39,31 వార్డులలో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ భారీ మంచినీటి పథకం నిర్మించడం వల్ల టిడ్కో గృహాలకు నేరుగా ఇక్కడి నుండే మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈనెల 20 వ తేదీ తర్వాత సుమారు 3 వేల 500 మంది లబ్ధిదారులకు టిడ్కోగృహాలను అప్ప గిస్తామని వెయ్యి గృహాలకు అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందని, మిగిలిన 2 వేల 500 గృహాలకు సంబంధించి ఫినిషింగ్ వర్క్ జరుగుతుందని అన్నారు. అనంతరం ఆయన పట్టణంలో 1,4,5 వార్డులలో సుమారు కోటి 70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఈ త్రినాధరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వర రావు, కోడె యుగంధర్, గూడూరి ఉమాబాల, నల్లం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అసమర్థుల చేతుల్లో రాష్ట్రం, నియోజకవర్గం: ముద్దరబోయిన



నూజివీడు, జనవరి 10, ప్రజాపాలన ప్రతినిధి: ఇద్దరు అసమర్థుల చేతుల్లో రాష్ట్రం, నియోజకవర్గం ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చివేతతో పాలన ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆదర్శవంతంగా తీసుకున్న స్థానిక వైసిపి పెద్దలు ఎంపిపి పాఠశాలను కేంద్రీయ విద్యాలయమంటూ 80 లక్షలు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టించారన్నారు. నాకో ధర్మ సందేహం కలుగుతుందని.... అది మున్సిపల్ ఆస్తినా లేక మండల పరిషత్ ఎంపిపి పాఠశాలకు కేంద్రీయ విద్యాలయం పేరుతో 80 లక్షల మున్సిపల్ నిధులు ఏ విధంగా ఖర్చు పెడతారు? ఖర్చు పెట్టమని ఆదేశించింది ఎవరు, అనుమతులు ఇచ్చింది ఎవరు? వారిపై సిఐడి విచారణ జరిపించాలని ముద్దరబోయిన అన్నారు. అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా నూజివీడు అభివృద్ధి నాతోనే అంటున్న స్థానిక పెద్దలు, వారి వల్ల నూజివీడుకు ఒరిగింది ఏమి లేదని నియోజకవర్గ ప్రజలు గుర్తించారన్నారు. సచివాలయ కాంప్లెక్స్ లు అభివృద్ధి కాదా అంటున్న వారికి ఆయా కాంట్రాక్టులు చేసిన సర్పంచులు, మీ నాయకులను అడిగితే వాస్తవాలు చెప్తారన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో సచివాలయాలు ఎన్ని నిర్మాణం అయ్యాయి, గత నాలుగు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్నవి ఎందుకు పూర్తి కాలేదు. నిర్మాణం చేపట్టిన వారు ఎందుకు అప్పుల పాలయ్యారో ఒక్కసారి గుర్తించాలన్నారు. అదేవిధంగా టిడ్కో భవన నిర్మాణంపై మీ సోదర ఎమ్మెల్యే కొడాలి నాని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించారు. మరి మీరు లబ్ధిదారులతో రుణాలు తీసుకునేలా చేసి ప్రభుత్వానికి డబ్బు ఇచ్చి లబ్ధిదారులను రుణాలపాలు చేశారు. మీ అసమర్థత వల్ల మీ నాయకులు నియోజకవర్గ ప్రజలు అప్పుల పాలైనా మీకేం పట్టదు. అటు చింతలపూడి ఎత్తిపోతలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తే ఇదేమని ప్రశ్నించలేరు, అదేమంటే నూజివీడు పట్టణానికి 16 కోట్లు అభివృద్ధి నిధులు ఇచ్చారని చెబుతున్నారు. ఎన్నికల కోడ్ వచ్చే సమయంలో నిధులు ఇచ్చామని చెప్పడం ప్రజలను మోసగించడం కాదా... ఇక నూజివీడు పట్టణంలో రహదారులు మెరిసాయి, అదే విధంగా గ్రామీణ రహదారులు మెరిసేది ఎప్పుడో ఐదు సంవత్సరాలుగా సమస్యలపై మాట్లాడి పరిష్కరించలేని మిమ్మల్ని ఎన్నుకున్నందుకు నియోజకవర్గ ప్రజలు సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఇద్దరు అసమర్థులకు తగిన బుద్ధి చెబుతారని ముద్దారబోయిన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవినేని కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో

# మత్తు పదార్థాల దుష్ప్రాభావాలపై అవగాహన




చేబ్రోలు, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుష్ప్రాభావాల పై ఆడియో ప్రకటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం కౌమార బాలల బాధ్యతని, దీని ప్రభావం వలన కొంత మంది బాలలు చదువుకు దూరమవుతూ బానిసలుగా తయారవుతున్నారని, అందువలన తల్లిదండ్రులు మరియు బాలలకు అవగాహన కోసము ఈ ఆడియో అనౌన్స్మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియపరిచారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి B. ప్రశాంతి మాట్లాడుతూ కౌమర బాలలు డ్రగ్స్ నిరంతరం వాడటం వలన అనేక ప్రమాదాలు స్తంభవిస్తాయిని, డిప్రెషన్, మతిస్థిమితం కోల్పోవడం, ఆందోళన వంటి మానసిక సమస్యలు వస్తాయని, గుండె సంబంధిత, శ్వాసకోశ వ్యాధులు, మూత్ర పిండాలు దెబ్బతినటం వంటి దీర్ఘకాలిక సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, క్యాన్సర్, మానసిక అనారోగ్యం ఇతర ప్రభావాలు ఉండవచ్చునని, గ్రామ ప్రజల అవగాహన కోసం ఈ ఆడియో ప్రకటన నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి J.ఫణి ప్రవలిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనూష, సచివాలయ సిబ్బంది ఓంకారమ్మ, క్రాఫ్ కో- ఆర్డినేటర్ జి.వెంకయ్య, గ్రామ పెద్దలు, డ్వాక్రా మెంబర్స్ మరియు బాలలు పాల్గొన్నారు.

## ఎన్టిఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టుచే జాతీయ స్థాయి ఎండ్లబండలాగుడు పోటీలు



గుడివాడ : ఎన్టిఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేది నుండి 15వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను ప్రజలు జయప్రదం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను తెలిపారు. బుధవారం స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మండలి హనుమంతరావు, పాలడుగు రాంప్రసాద్లతో కలసి అయన మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), అయన సోదరుడు నాగేశ్వరరావు(చిన్ని)ల సహకారంతో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను ప్రజలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంకితల అంజజేయప్రసాద్, అల్లాం రామోహన్, జి.రామలింగరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి పౌరసరఫరాల శాఖ రాష్ట్ర విజిలెన్స్ కమిటీ విచిత్రం

ప్రజాపాలన, విజయవాడ ప్రతినిధి:జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013లోని సెక్షన్ 29 (1) మరియు లక్ష్య ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఆర్డర్, 2015 ప్రకారం, లక్ష్య ప్రజా పంపిణీ వ్యవస్థ యొక్క పారదర్శకత, సరైన పనితీరు మరియు అటువంటి వ్యవస్థలోని కార్యకర్తల జవాబుదారీతనం కోసం, ప్రతి రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో , జిల్లా, మండల విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలో ప్రతి జిల్లా నుంచి, ఒక వాలంటరీ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ కి చెందిన ఒక ప్రతినిధి ఉంటారు . వీరిని జిల్లా కలెక్టర్/ జాయింట్ కలెక్టర్ రికమెండ్ చేయవలసి ఉంటుంది.ప్రతి జిల్లా నుండి వచ్చిన వి సి ఒ అభ్యర్థుల జాబితా నుంచి అర్హులైన ఒకరిని రాష్ట్ర కార్యాలయం వారు ఎన్నిక చేస్తారు.వీరిని నాన్ - అఫీషియల్ మెంబర్గా వ్యవహరిస్తారు. విజిలెన్స్ కమిటీస్ నియామకం కొరకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ జీవో విడుదల చేస్తారు. ఎన్నిక చేయబడిన కమిటీ ఉత్తర్వులు కూడ కమిషనర్, సివిల్ సప్లైస్ ద్వారా విడుదలవుతాయి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లుగా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన అధికారికంగా వెలువడలేదని తెలుస్తుంది. అయినప్పటికీ కొంత కాలంగా రాజమండ్రి కన్స్యూమర్ వాయిస్ కి చెందిన జి అనంత్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో తనను రాష్ట్ర విజిలెన్స్ కమిటీ మెంబర్గా ప్రకటించుకుని, వ్యవహారాలు నడుపుతున్నట్లుగా తెలుస్తుంది. ఆ విషయమై క్యాపో (సి ఎ సి పి ఒ) రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను సంప్రదించగా సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్ ఉత్తర్వుల మేరకు ఆ విషయం కాన్ఫిడెన్షియల్ అని తెలియజేశారు. ఆ సమాచారం నిర్ధారణ కొరకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్, ఫుడ్ అండ్ కన్స్యూమర్ అఫైర్స్ రాష్ట్ర కార్యాలయానికి చెందిన ఏ డి ని సంప్రదించడం కొరకు ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయకపోయినా ఒక వ్యక్తి తనకు తానుగా రాష్ట్ర విజిలెన్స్ కమిటీ మెంబర్ గా ప్రకటించుకోవడం ఏ మేరకు సమంజసమో రాష్ట్ర సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు నిర్ధారించవలసి ఉంది. ఎవరి ప్రమేయంతో ఈ వ్యవహారాలు జరుగుతున్నాయి వెలుగు లోకి రావలసి ఉంది.

## లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శరవేగంగా చేయాలన్న మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి



ప్రజా పాలన ప్రతినిధి కాశి నాయన మండలం: కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలంలో ఉన్నటువంటి గంగనపల్లె చెరువు నుంచి వరికుంట్ల చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని నింపే దానికి పనులు శరవేగంగా జరుపుతున్న మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి ఈరోజు ఇక్కడికి వచ్చి తెలుసుకోవడం జరిగింది. వీరితోపాటు జీ రమణారెడ్డి ఎంపిటిసి భాస్కర్ రెడ్డి మరియు మరియు కార్యకర్తలుపాల్గొనడం జరిగింది

## అడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభిన శాసనసభ్యులు మేకా ప్రతాప్



నూజివీడు, జనవరి 10, ప్రజాపాలన ప్రతినిధి: అడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను స్థానిక శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని డి.ఆర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ఆటల వస్తువులు, టి షార్ట్ లు, టోపీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికే అడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రమంతటా ఏర్పాటు చేశారన్నారు. దీనిని క్రీడాకారులందరు సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచి నగదు బహుమతిని పొంది నూజివీడు పేరు నిలబెట్టాలన్నారు. అనంతరం క్రీడాకారులు ఆడే కోర్టులను శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్ వైస్ ఛైర్మన్ గుడిమెళ్ళ కృష్ణంరాజు, ఎంపిపి ఆరేపల్లి శిరీష, మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.రామమోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ వి.ఎ.విజయ కుమార్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, ప్రజా ప్రతినిధులు ఆరేపల్లి రాంబాబు, చల్లారి రాఘవ, పాల్గొన్నారు.

## జెఎన్ టియు ఛాంపియన్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు జే.ఎన్.టి.యుకె కాకినాడ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ మరియు శరీర సౌష్టవ (బాడీ బిల్డింగ్) పోటీలలో బంగారు, వెండి పతకాలు సాధించి, ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ, తూర్పు గోదావరి జిల్లాతో జనవరి 8,9 వ తేదీలలో జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటి కాకినాడ (జే,విన్.టి.యం.కే) ఆధ్వర్యంలో నిర్వహించిన పురుషుల మరియు మహిళల పవర్ లిఫ్టింగ్ మరియు శరీర సౌష్టవ ఛాంపియన్ షిప్ పోటీలలో కళాశాల విద్యార్థులు షేక్ నస్రీన్ చాందిని 63 కేజీల విభాగంలో బంగారు 70 కేజీల విభాగంలో కే. పూజిత వెండి పతకాన్ని, 57 కేజీల విభాగంలో కే. అనూష వెండి పతకాన్ని సాధించగా, బాడీ బిల్డింగ్ పోటీలో కే.కోటేశ్వర రావు 6ర కేజీల విభాగంలో వెండి పతకాన్ని సాధించి, ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని జే, ఎన్.టి.యు.కే. స్పోర్ట్స్ అథారిటీ కార్యదర్శి డా?జి.శ్యామ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా" బుర్రా కరుణ కుమార్ తెలియజేశారు. విద్యార్థులు క్రీడలలో రాణించిన విద్యార్థులను, కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్స్ ఎం.శివ శంకర్, జి. వెంకటేష్, డి. పూజతలను అభినందిస్తూ, కళాశాల ప్రిన్సిపాల్ డా బుర్ర కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డా" సి. కోదండ రామారావు, డా" ఎం.ఆర్.సి, హెచ్ శాస్త్రి, డైరెక్టర్ (సి.జి.సి.ఆర్.డి.) డా" %డ%జి.వి.ఎస్.విన్. ఆకె.వి. ప్రసాద్, యాజమాన్య సలహాదారులు డాఎం సి. రవీంద్రబాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు .

## బాబు షూరిటీభవిష్యత్ గ్యారంటీ



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో బాబు షూరిటీభవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమం పోరుమామిళ్ల మండలంలోని కొత్రపాటి పల్లె పంచాయతీ మరియు కాలువ కట్ట బూత్ నెంబర్ 47 నందు బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ బొజ్జ రోశన్న పోరుమామిళ్ల టిడిపి మండల అధ్యక్షులు నగరి భైరవ ప్రసాద్ శ్రీశైలం బోర్డు నెంబర్సీనియర్ నాయకులు సీత వెంకటసుబ్బయ్య మరియు దాసరి పల్లె రమేష్ బొజ్జ చిన్నబాబు.జయరాం. బొజ్జ చిన్న .మరియు టిడిపి కార్యకర్తలు ఆ గ్రామంలో ఉండే పెద్దలు యువకులు భారీగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## స్వర్ణాంధ్ర అధ్యాపకుడు గజేంద్రకు పీహెచ్డీ



నరసాపురం, జనవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్టు మెంటులో అసోసియేట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న వి. గజేంద్రకు జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ హైద్రాబాద్ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రధానం చేయబడినది. కంపేరిటివ్ స్టడీ ఆన్ స్ట్రెంత్ క్యారెక్టరిస్టిక్స్ అఫ్ సోయిల్ స్టెబిలైజ్డ్ పేమ్మెంట్ బై యూజింగ్ ప్రయాష్ అండ్ జియో రీ ఇన్ఫోర్స్మెంట్ విత్ డిఫరెంట్ లోడింగ్ కండిషన్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను వి గజేంద్రకు ఈ అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్డీ అవార్డు గ్రహీత డాక్టర్ వి. గజేంద్రకు కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి, ట్రెజరర్ కేవీ స్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపీచంద్, పాలకవర్గ సభ్యులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జనవరి 10 ప్రజాపాలన ప్రతినిధి,నంది గామ మండలం, గోల్లమూడి గ్రామంలో గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ స్థా యిలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్స వంలో తెదేపా శ్రేణులతో కలిసి ముఖ్యఅతిథిగా టిడి పి జాతీయ కోశాధికారి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాత య్య మాట్లాడుతూక్రీడా స్ఫూర్తిని పెంపొందిం చేందు కు క్రికెట్ పోటీలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహిం చడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. గ్రా మీణ ప్రాంతాల్లోని యువతలో ఉత్సాహం కల్పించ డానికి ఎన్టీఆర్ వర్ధంతిలో కార్యక్రమంలో భాగంగా క్రికె ట్ పోటీలను 2 నియోజకవర్గాల స్థాయిలో నిర్వహిం చిన గాడి పర్తి శ్రీనివాసరావుని మరియు టోర్న మెంట్ కమిటీ సభ్యులను తాతయ్య అభినందిం చారు. ఈ కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరరావు, గా డిపర్తి శ్రీనివాసరావు, బత్తిన రవి, చెరుకూరు హైమా రావు, లగడపాటి బాబి, చావా అర్జునరావు, కటారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమానికి బియ్యం కూరగాయలు పంపిణీ



నందిగామ జనవరి 10 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని లచ్చపాలెం గ్రామంలో ఉన్న వృద్ధాశ్ర మానికి. దివి పార్థసారధి జ్ఞాపకార్థంవారి కుమారుడు దీవి శశి కృష్ణ సౌజన్యంతో బియ్యము కూరగాయల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వృ ద్ధులైన తల్లిదండ్రులను చాలామంది వృద్ధాశ్రమాలలో వదిలి వెళ్ళిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చే శారు వారిని ఆదరించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు కొంతమంది వ్యక్తులు స్వచ్ఛందంగా కూడా ముందుకు వచ్చి సహా యం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు ఉడత శ్రీధర్ ఆశ్రమ నిర్వాహకులుపాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజలం దరూ తరలిరావాలి: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహ న్ రావు



నందిగామ జనవరి 10 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థాని క ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మొండితోక జగన్ మో హన్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ భార త రాజ్యాంగ నిర్మాత దళిత బహుజనుల ఆశాజీవి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈనెల 19న విజయవాడ నగరంలో జరు గుచున్న నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలు అభి మానులు కులాలకు మతాలకు అతీతంగా తరలిరా వాలని ఆయన పిలుపునిచ్చారురాష్ట్రంలో దళిత, బ డుగు, బలహీన, వెనుకబడిన వర్గాలను రాజ్యాధికా రంలో భాగం చేస్తూ.. ఉప ముఖ్యమంత్రిగా, మంత్రి పదవులలో, రాజ్యాంగబద్ధ పదవులలో, నామినేటెడ్ పదవులలో 60 % శాతానికి పైబడి వారికి అవకాశం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కల్పించా రన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## బీసీలను సీఎం చేయడమే ఆల్ తెలుగు ప్రజా పార్టీ లక్ష్యం

**బద్వేల్ పట్టణంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముల్లపాటి పిచ్చయ్య**





బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రానికి బీసీ అభ్యర్థిని సీఎం చేయడమే ఆల్ తెలుగు ప్రజా పార్టీ అజెండా అని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య అన్నారు, బద్వేల్ పట్టణంలో బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ 12 హామీలతో ప్రజల ముందుకు వస్తుందని బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ కృషి చేసిన అన్నారు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ లక్ష అధికారులు కావడమే పార్టీ సిద్ధాంతమన్నారు భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేసి ప్రతి ఒక్కరికి మూడు ఎకరాల భూమిని ఇవ్వడం లక్ష్యంరాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి రుణం అందించి వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయూతనివ్వాలని అన్నారు అందుకు ప్రతి రైతుకు భూమితో పాటు గేదెలు కూడా ఇవ్వడం పార్టీ సిద్ధాంతం అన్నారురాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్యను ప్రశ్నించేందుకు రూపకల్పన చేసి ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని పార్టీ ఆశయమన్నారు అదేవిధంగా ఉచిత వైద్యం కూడా అందించాలని కోరారు రాష్ట్రంలో గుడిసె లేని రాష్ట్రంగా తయారు చేయుటకు పార్టీ కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు ప్రణాళిక తయారుచేసి నిరుద్యోగ నిర్మూలన చేయడమే పార్టీ దేయమన్నారు అవినీతి నిర్మూలన చేయడం తద్వారా ఎక్కడ అవినీతి జరగకుండా చూడడం పార్టీ మేనిఫెస్టో ఉందన్నారు పేద బడుగు బలహీన వర్గాల వారు మద్యం మహమ్మారిని బడి తన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మద్యం బంద్ చేయుటకు పార్టీ విచ్చేసింది అన్నారు రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చి న్యాయపరంగా ఆదుకునే విధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఓసీలకు కూడా రిజర్వేషన్లు ఇచ్చి సమానత్వం సమతుల్యం ఉండే విధంగా కృషి చేస్తుందన్నారు ఈ విధంగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ పేద బడుగు బలహీన వర్గాల వారికి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందని రాబోవు ఎన్నికల్లో 175 స్థానాల్లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీ చేస్తుందని బడుగు బలహీన వర్గాల వారు పార్టీని ఆదరించాలన్నారు,

## అన్నార్తులకోసమే అన్నా క్యాంటీన్

**కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 8:అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు.



గత 11 నెలలుగా జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ఈ వారం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన స్వర్గీయ పైన్ని తాతారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రవీణ్ ఆర్థిక సహాయంతో జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు నిరాశ్రయులకు భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 500 మంది అన్నార్తులు పేదలు భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండ బాబు, దాపర్తి సీతారామయ్య, శేలామంతుల వీరబాబు, పాలచర్ల సత్యనారాయణ, పైన్ని వెంకటేశ్వరరావు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, రాయి సాయి, పొట్టి శ్రీను, పైన్ని సూర్యనారాయణ, మలిరెడ్డి వెంకటరమణ, కుప్ప తాతారావు పాల్గొన్నారు.

## పనిచేసే వారికే ఉన్నత పదవులు: సీతారామలక్ష్మి.



భీమవరం, జనవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జుత్తిగ శ్రీనివాస్ బుధవారం స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా తోట సీతారామ లక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో కష్టించి పనిచేసే వారికి ఉన్నత పదవులు లభిస్తాయని పదవులు పొందిన వారంతా బాధ్యతతో పార్టీ కార్యక్రమాల ను అమలు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయటం కోసం నిరంతర కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు మాట్లాడుతూ ఉండి మండల తెదేపా అధ్యక్షునిగా అనేక పదవులు నిర్వర్తించిన జుత్తిగ శ్రీనివాసును జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించి మరింత బాధ్యత పెంచారని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించాలని ప్రధాన కార్యదర్శిగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, కరిమెరక నాగరాజు, కిన్నెర వెంకన్న, కన్నెగంటి రూత్ కళ, చెన్నంశెట్టి హరినాయుడు, పేరిచర్ల బాలరాజు, కట్టా రాంబాబు, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, మజ్జి కృష్ణప్రసాద్, కాగిత మహంకాళి, కాగిత బుజ్జి, కిర్రింకి బుజ్జి, కోమటి నరేంద్ర, తోట రాము, వనిమా శ్రీనివాస్, బండారు సుబ్బారావు, ముగ్గళ్ళ సత్య నారాయణ, మంతెన సాయిలచ్చిరాజు, ముదునూరి కృష్ణంరాజు, బండారు వీరరాఘవులు, గొట్టం బాబి, యశోద కృష్ణ, లోకం సుబ్బారావు, వీరవల్లి శ్రీనివాస్, దొంగకృష్ణయ్య బురిడి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జయహో బీసీ యాత్ర సమావేశాలు.



భీమవరం, జనవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ మినీ మేనిఫెస్టోలో దేశంలోనే మొదటి సారిగా బీసీలకు రక్షణచట్టం టిడిపి అధినేత చంద్రబాబు మహానాడులో ప్రకటించారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగు దేశంపార్టీ ఆవిర్భావం నుండి స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి చట్టసభలు, స్థానికసంస్థలలో అనేక పదవులతో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో బీసీ విద్యార్థులకు విదేశీ విద్యా దీవెన స్కాలర్షిప్స్, స్టడీ సర్కిల్ కోచింగ్ సెంటర్ల ద్వారా నిరుద్యోగులకు ఉన్నత ఉద్యోగాల కల్పనకు కృషి చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని బీసీ కార్పొరేషన్ ద్వారా అనేకమంది యువతి యువకులకు సబ్సిడీతో కూడిన ఆర్థిక రుణ సహకారాన్ని అందించే వారని చేతివృత్తిదారులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేశారని తెలిపారు. వైసీపీ ముఖ్యమంత్రి జగన్ బీసీలకు కులాలవారీగా ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఎటువంటి ఆర్థిక సహకారం అందించకుండా బీసీలకు వెన్నుపోటు పొడిచి వారిపై హత్యలు, అరాచక దాడులు అధికమయ్యాయిని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన బీసీలకు రక్షణ చట్టంపై బిసి సోదర, సోదరీ మణులను కలుస్తూ జయహో బిసి ప్రచారరథం ద్వారా జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలలోనూ గురువారం నుండి పర్యటించి సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.

## జనసేన పార్టీలోకి వలసల వెల్లువ

నరసాపురం, జనవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, నర్సాపూర్



నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ నాయకత్వంపట్ల ఆకర్షితులైన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత గత కొద్దికాలంగా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరుతున్నారు. దీనిలో భాగంగా నరసాపురం నియోజక వర్గంలోని మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన కేసరి నాగులు, గొంది మూలకు చెందిన బొక్కా రాంబాబు, బొక్కా సురేష్, కడలి పవన్ కుమార్, కవురు శివగణేష్, మల్లుల కుమార్ బాలాజీ, గుబ్బల సూరిబాబు, దొంగ వెంకీ, నరసాపురం పట్టణానికి చెందిన కొల్లు వెంకటేష్, రామాని రాజు, బొర్రా సురేష్, బర్రి శ్రీనివాస్, ముంత చరణ్, ముంత సందీప్, గుత్తుల శ్రీనివాస్, సమయ మంతుల శ్రీరామ్ తోపాటు సుమారు100 మంది స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ వారికి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ శ్రేణులతో కలిసి సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ విజయానికి కృషి చేయాలని నాయకర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి కనకరాజు, గంటా కృష్ణ, గుబ్బల మార్రాజు, తోట నాని, తిరుమాని సీతామహాలక్ష్మి, బెల్లంకొండ నాయుడు, కొప్పాడి శ్రీను, ఓడుగు ఏసు, పొన్నమండ ముత్యాలరావు, వనమాలి శ్రీను, వాతాడి రమేష్, బొడ్డు క్రాంతికుమార్, పర్వతం నవీన్, తమ్మిశెట్టి నవీన్, దేవరపు బాబీ, ఓలేటి దేవి పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మై భారత్- వికసిత్ భారత్ పై వక్తృత్వ పోటీలు



నరసాపురం, జనవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై.ఎన్. కళాశాల పి.జి సెమినార్ హాలులో బుధ వారం నెహ్రూ యువకేంద్ర, ఏలూరు అద్వర్యంలో "మై భారత్–వికసిత్ భారత్ఏ2047" పై డిక్లమేషన్ 2023–24 వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ వికసిత్ భారత్ఏ2047 అనే అంశంపై కార్యక్రమాలు చేయడం ద్వారా విద్యార్థిని విద్యార్థులను దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేసి 2047 నాటికీ దేశ అభివృద్ధి పదంలో వారిని భాగ స్వాములను చేయవచ్చని అన్నారు. డిక్లమేషన్ 2023–24 కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన నెహ్రూ యువకేంద్ర, ఏలూరు యూత్ ఆఫీసర్ దూలం కిషోర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అకడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ 2047 నాటికీ భారతదేశం అభివృద్ధి పదం లో ఉండాలంటే విద్య, పరిశోదనలు, నవకల్పనలకు ఎక్కువ ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు. పి.జి. ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. పార్ధసారధి మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందుతున్న పరిస్థితి నుంచి అభివృద్ధిచెందిన దేశంగా మారాలంటే దేశంలో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించు కోవడం ద్వారా 2047 నాటికీ భారత దేశం ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు. హెచ్ ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక వస్తు ఉత్పత్తి ద్వారా, ఎగుమతులను పెంచడం ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చని అన్నారు. ఈవక్తృత్వ పోటిలకు డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మాణిక్యరావు, ఎన్.ఎన్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. యకోబ్, గ్రంది రూపాంజని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## డివిపిఆర్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు





గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని మల్లవరం డివిపిఆర్ హైస్కూల్ కరెస్పాండెంట్ వై డి వి పి జె ప్రభాకర్ రావు, స్కూల్ హెడ్మాస్టర్ యాళ్ళ అబ్రహాం పాల్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భోగి మంటలు వేసి భోగిమంట చుట్టూ తిరుగుతూ నృత్యాలు,డాన్సులు, వేశారు. విద్యార్థులచే ఫ్యాషన్ షో,గాలిపటాలు, కోడిపందాలు,కోలాటం, హరిదాసు వేషధారణ,జానపద నృత్యాలు,వంటల పోటీ, విచిత్ర వేషధారణ మొదలైన కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హరిదాసు వేషధారణ వేసిన కే గోపీచంద్,ఎద్దుల బండిని అలంకరించి రైతు వలే పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అబ్రహం పాల్ ఎడ్ల బండి తోలడం చూపురులను విశేషంగా ఆకట్టుకున్నది. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు,మ్యూజికల్ చైర్స్ వంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సంబరాలకు స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు,స్కూల్ హెడ్ మాస్టారు వై అబ్రహం పాల్, ఉపాధ్యాయ బృందం స్కూల్ అసిస్టెంట్స్ ఎం శారా సులోచన,వై ఆర్ విజయ్ కుమార్,జి ఎస్ ఎన్ మూర్తి, కే సత్యనారాయణ,కే అప్పారావు,కె విష్ణు,ఎన్ సుబ్బలక్ష్మి,ఏ రాణి, ఎం డి ఎం సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు సంక్రాంతి సంబరాలలో పాల్గొని విజయవంతం చేసినారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**గురువారం 11, జనవరి 2024**

# భారత్ వికసిస్తోందా... ఏదీ, ఎక్కడ?

నరేంద్రమోదీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' పేరున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేపట్టింది. ఈ పదేళ్ల పాలనలో మోదీ సర్కార్ సాధించిన విజయాలను ప్రజల్లో ప్రచారం చేయడం ఈ యాత్ర ముఖ్యోద్దేశం. కేంద్ర మంత్రులు అనేక ప్రాంతాల్లో పర్యటిస్తూ తమ పాలనలో దేశం సాధించిన అభివృద్ధిని ప్రచారం చేస్తున్నారు. దేశ జీడీపీ (స్థూల జాతీయ ఉత్పత్తి) 7 శాతానికి పైగా వృద్ధి రేటుతో దూసుకుపోతోందని, 2047 కల్లా ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ప్రధాని మోదీ ఇటీవలే ప్రకటించారు. ఆయన ప్రభుత్వం ఈ పదేళ్ల కాలంలో సాధించిందేమిటో పరిశీలిస్తే స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల (2047) నాటికి దేశం ఏ స్థితిలో ఉంటుందో స్పష్టంగా అవగతమవుతుంది. జీడీపీ వృద్ధిరేటును ముందు సంవత్సరంతో పోల్చి ఈ సంవత్సరం ఎంత పెరిగిందో శాతంగా తెలుపుతారు. 2021లో కోవిడ్ సందర్భంగా మన జీడీపీ మైనస్ 5.8 శాతం నమోదయింది. దీనితో పోల్చి 2022, 2023లలో జీడీపీ వృద్ధిరేటు ఏడు శాతానికి పైగా చేరిందని ప్రభుత్వం లెక్క కట్టింది. వాస్తవంగా 2004%--%14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జీడీపీ వృద్ధిరేటు సగటున 8.1శాతంగా ఉంది. అదే నరేంద్ర మోదీ ప్రభుత్వ కాలంలో అది 5.4శాతం మాత్రమే. పోనీ వీరు చెబుతున్నట్లు సాధించిన అభివృద్ధి సామాన్యుల వద్దకు చేరుతోందా? ఆర్థిక అసమానతలలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రభాగాన ఉందని ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక పేర్కొంది. ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ గత పదేళ్ళ కాలంలో భారతదేశంలోని సంపన్నుల ఆదాయం పదిరెట్లు పెరిగిందని, వారి వార్షికాదాయం నేడు భారతదేశ బడ్జెట్ కంటే అధికమని తెలిపింది. జనాభాలో ఒక్క శాతంగా ఉన్న సంపన్నులకు దేశ ఆదాయంలో 73 శాతం పోతుండగా, 67 కోట్ల మంది సామాన్యుల ఆదాయం మాత్రం ఒక్క శాతమే పెరిగింది. వైద్య ఖర్చులకై అప్పులు చేయడం, ఆస్తులు అమ్ముకోవడం ద్వారా దేశంలో ప్రతి ఏటా 6.3 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వృద్ధిరేటు... ఉపాధి అవకాశాలు కల్పిస్తోందా అంటే అవీ సన్నగిల్లుతున్నాయి. మోదీ మహాశయుడు ఇచ్చిన రెండు కోట్ల ఉద్యోగాల హామీ గాలికి పోయింది. నిరుద్యోగిత రేటు పది శాతానికి చేరింది. ఇప్పటికే కులం, ప్రాంతం, మతం, జెండర్ అసమానతలతో ఉన్న భారతదేశంలో నేడు ఆర్థిక అసమానతలు కూడా చేరడం ఆందోళనకరంగా ఉందని ప్రొఫెసర్ హిమాన్షు (జేఎన్‌యూ) అన్నారు. పోనీ ప్రజల జీవన ప్రమాణాలయినా మెరుగుపడ్డాయా అంటే, దానికి భిన్నంగా పేదరికం పెద్ద ఎత్తున పెరుగుతోంది. ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. పెరుగుతున్న ధరలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. నిత్యావసర సరుకులన్నీ విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం విలాస వస్తువులుగా మారిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా ప్రజలు పెద్ద ఎత్తున పేదరికంలోకి నెట్టబడుతున్నారు. 74.1 శాతం భారతదేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదిక తెలిపింది. జీడీపీ వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతుల జీవన ప్రమాణాల్కెనా మెరుగుపడ్డాయా అంటే అదీ లేదు. అతి పెద్ద రైల్వే సహా ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగ నియామకాలను కేంద్ర ప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రత లేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజున కార్మికులు పనిచేయవలసి వస్తోంది. కొత్తగా వస్తున్న ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాల్లోనే. వీరికి అత్యధికంగా నెలకు పదిహేను వేలకు మించి ఆదాయమే ఉండటం లేదు. మహిళాభివృద్ధి, బేటీ పడావో అని గొప్ప నినాదాలిస్తున్న మోదీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందికి పైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడమే కాక, వేతనాలు కూడా అత్యంత తక్కువ. పేదలకు పోషకాహారం, మహిళా, శిశు సంరక్షణ వంటి ముఖ్యమైన అనేక సేవలందిస్తున్న ఈ స్కీం వర్కర్ల సమస్యలు ఎంతగా ఉన్నాయంటే ఆఖరుకు ఆరెస్సెస్‌కు అనుబంధంగా ఉన్న భారతీయ మజ్దూర్ సంఘ్ కూడా వీరి సమస్యల పరిష్కారానికై ఆందోళన చేయవలసి వచ్చింది. ఎన్డీఏ మొదటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల పొదుపు సొమ్మును కొంతమంది కార్పొరేట్లు కొల్లగొట్టుకుపోయేలా తయారైంది. దీనిని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అనేక రాష్ట్రాల్లో ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాడుతున్నారు. ఇది చాలదన్నట్లు కార్మికులకు కొంత్కెనా మేలు కలిగే 27 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో సంఘం పెట్టుకోవడం, సమ్మె చేయడం వంటి హక్కులను సైతం హరించే కార్మిక వ్యతిరేక అంశాలతో నాలుగు లేబర్ కోడ్‌లను మోదీ ప్రభుత్వం చేసింది. మరోపక్క వ్యవసాయరంగంలో పూర్తి రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. కార్పొరేట్ సేద్యాన్ని ప్రోత్సహించేలా నల్ల చట్టాలను చేసి, అన్నదాతలు సంవత్సరం పైగా పెద్ద ఎత్తున పోరాడిన దరిమిలా వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణలో అవే కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రం కొనసాగిస్తోంది. మోదీ ప్రభుత్వ కాలంలో శ్రామిక మహిళలతో పాటు సాధారణ మహిళలు కూడా పెద్ద ఎత్తున వివక్షకు గురవుతున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం గత ఏడాది దేశంలో 62,946 మంది బాలికలు కనిపించకుండా పోయారు. వీరిలో అత్యధికులు వేశ్యాగృహాలపాలయ్యారు. ఇవన్నీ అధికారికంగా నమోద్కెన లెక్కలు. వాస్తవంలో ఇంకా ఎక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు ఒడిషా రాష్ట్రంలోని సుందర్‌ఘర్ ప్రాంతంలో సర్వే నిర్వహించిన ప్రగతి అనే స్వచ్ఛంద సంస్థ 70 గ్రామాలలో పదమూడు వేలమంది అమ్మాయిలు కనపడలేదని తెలిపింది. నేడు దేశం వికసిత భారత్‌గా కాక, అత్యధిక ప్రజానీకాన్ని అభివృద్ధి ఫలాల నుండి గెంటివేసే భారత్‌గా రూపాంతరం చెందుతోంది. ఇది ఇలాగే కొనసాగితే 2047 కల్లా దేశం ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే ఆందోళన కలుగుతుంది. ప్రధాని మోదీ పదేళ్ళ పాలనలో అసమానతలు మరింత పెరిగి, ప్రజల జీవన ప్రమాణాలు ఘోరంగా పడిపోయాయన్నది వాస్తవం. భావోద్వేగాలు రెచ్చగొట్టి కొంతకాలం పబ్బం గడుపుకోగలరేమో గానీ, ఎల్లవేళలా అశేష ప్రజానీకాన్ని మోసపుచ్చలేరు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# నాణ్యత లోపించిన పరిశోధన పత్రాలు

దేశంలో తొంభై శాతం పైగా అకడమిక్ ప్రచురణలు తస్కరించబడినవి, నాసిరకంగా ఉండడం, వీటిపైన యూజీసీ, ఏఐసిటిఇ, ఎన్‌ఎంసి సంస్థల నియంత్రణ లేకపోవడం వల్ల బ్రోకర్లకు, తార్పుడుగాళ్లకు, నకిలీ ప్రచురణ సంస్థలు దొంగ ప్రచురణలు అంతులేకుండా పోయింది. స్కోపస్ ఇండెక్స్ చేసిన జర్నల్స్‌లో నాసిరకం కల్పిత పరిశోధనా పత్రాలను అనైతికంగా ప్రచురించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లిషింగ్ సిస్టమ్ యొక్క సమగ్రతను దెబ్బతీస్తాయి, శాస్త్రీయ పరిశోధన ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి, పరిశోధకులు సంస్థల విశ్వసనీయతకు దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తాయి. ఈ సమస్య భారతదేశంలో మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా గమనించబడింది, ఎందుకంటే దోపిడీ ప్రచురణ పద్ధతులు సమాజంలో సవాల్‌గా మారాయి. నకిలీ వెబ్‌సైట్‌ల సృష్టి, రచయితల విక్రయం మధ్యవర్తుల ప్రమేయం దోపిడీ ప్రచురణ పద్ధతులకు సంబంధించిన పెద్ద తలనొప్పిగా మారింది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లిషింగ్ యొక్క నాణ్యత మరియు విశ్వసనీయతను రాజీ చేయడమే కాకుండా డబ్బు కోసం కోసం పరిశోధకులను దోపిడీ చేస్తాయి. చట్టబద్ధమైన జర్నల్స్ అనుకరించే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించడం మోసపూరిత పద్ధతి. పరిశోధకులు తమ పనిని తెలియకుండానే ఈ మోసపూరిత ప్లాట్‌ఫారమ్‌లకు సమర్పించవచ్చు, కంటెంట్ సరైన ఆపాదింపు లేకుండా ఉపయోగించబడవచ్చు. ఇది పరిశోధనను బలహీన పరచడమే కాకుండా నైతిక చట్టపరమైన సమస్యలకు కూడా దారి తీస్తుంది. నిజమైన పరిశోధన విలువ తగ్గించబడవచ్చు అకడమిక్ జర్నల్స్ యొక్క విశ్వసనీయత తీవ్రంగా ప్రభావితమవుతుంది. క్లయింట్‌ల తరపున మొత్తం పరిశోధనా పత్రాలను రూపొందించడానికి ఘోస్ట్‌రైటర్‌లను ఉపయోగించడం ఒక రకమైన విద్యాపరమైన దుష్ప్రవర్తన. ఇది పరిశోధనలో రచయిత, పారదర్శకత జవాబుదారీ సూత్రాలను బలహీన పరుస్తుంది. వ్యక్తులు, రచయితలు జర్నల్స్ మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు, డబ్బు కోసం పేపర్ ప్రచురణను సులభతరం చేస్తారు, దోపిడీ ప్రచురణ పర్యావరణ వ్యవస్థ కు దోహదం చేస్తారు. ఈ మధ్యవర్తిత్వం తరచుగా పరిశోధకులను దోపిడీ చేసే ప్రచురించిన కంటెంట్ నాణ్యతను దెబ్బతీసే ఆర్థిక లావాదేవీలను కలిగి ఉంటుంది. పిల్లలు కలగని వారికి అద్దె గర్భాలు ఉన్నట్లు, అకడమిక్ స్కోర్ పెంచుకోవడానికి సరోగసి రీసర్చ్ ఉంది. ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్, డైరెక్టర్ల గా నియామకానికి కొంత అకడమిక్ పర్ఫామెన్స్ ఇండికేటర్లు ఉంటాయి. ఈ మార్కులు రావడానికి అధ్యాపక బృందం బ్రోకర్లను నమ్ముకొని నకిలీ పత్రాలకు వేలకు వేలు సమర్పించుకొని విశ్వవిద్యాలయాలలో రాటిఫికేషన్ పేరుతో సఫలీకృతుల వుతారు. యూనివర్సిటీ యంత్రాంగం గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్న ట్లు వ్యవహరిస్తున్నారు. దోపిడీ పత్రికల లక్షణాలు మరియు అనైతిక ప్రచురణ పద్ధతులతో కలిగే నష్టాల గురించి పరిశోధకులకు అవగాహన కల్పించాలి. తెలియని జర్నల్‌లకు పనిని సమర్పించడం గురించి జాగ్రత్తగా ఉండటం మరియు త్వరిత మరియు హామీతో కూడిన ప్రచురణకు హామీ ఇచ్చే మధ్యవర్తులను నివారించడం వంటివి ఇందులో ఉన్నాయి. రచయితలు తమ పనిని పారదర్శకమైన మరియు కఠినమైన పీర్-రివ్యూ ప్రక్రియతో ప్రసిద్ధ పత్రికలకు సమర్పించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రిడిటేషన్ సంస్థలు మరియు ఇండెక్సింగ్ సేవలు పత్రికల విశ్వసనీయతను స్థాపించడంలో మరియు నిర్వహించడంలో పాత్ర పోషిస్తాయి. పత్రికలు కఠినమైన నైతిక మార్గదర్శకాలు మరియు పారదర్శక సంపాదకీయ ప్రక్రియలకు కట్టుబడి ఉండాలి. పీర్-రివ్యూ విధానాలు మరియు సంపాదకీయ ప్రమాణాల గురించి స్పష్టమైన కమ్యూనికేషన్ రచయితలు మరియు పాఠకుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించడం, రచయితలను విక్రయించడం లేదా ఘోస్ట్‌రైటింగ్‌ను సులభతరం చేయడం వంటి మోసపూరిత పద్ధతుల్లో నిమగ్నమై ఉన్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను మూసివేయడానికి మరియు వ్యక్తులను జవాబుదారీగా ఉంచడానికి అధికారులు చర్య తీసుకోవచ్చు. విద్యా సంస్థలు, పరిశోధకులు మరియు చట్టబద్ధమైన జర్నల్‌లు దోపిడీ పబ్లిషింగ్ సందర్భాలను నివేదించడానికి మరియు పరిష్కరించడానికి స్కోపస్ వంటి ఇండెక్సింగ్ సేవలతో సహకరించాలి. ఇటువంటి పద్ధతులు ఫ్లాగ్ చేయబడి, తగిన విధంగా వ్యవహరించేలా ఇది సహాయపడుతుంది. అనైతిక ప్రచురణ పద్ధతులు విద్యా వ్యవస్థలో విశ్వసనీయత సంక్షోభానికి దోహదం చేస్తాయి. నాణ్యత లేని లేదా కల్పిత పరిశోధనల వ్యాప్తి శాస్త్రీయ సమాజాన్ని ప్రజలను తప్పుదారి పట్టించగలదు. రాజీపడిన పీర్-రివ్యూ బోర్డుల ప్రమేయం, నాసిరకం పేపర్ల ప్రచురణ ఈ జర్నల్‌లతో అనుబంధించబడిన చట్టబద్ధమైన పత్రికలు, పరిశోధకుల ప్రతిష్టను దెబ్బతీస్తుంది. ఇటువంటి పద్ధతులు భారతీయ పరిశోధకులు సంస్థల ప్రపంచ అవగాహనను ప్రభావితం చేస్తాయి. మోసపూరితమైన పరిశోధనలు ప్రచారం చేయబడినప్పుడు సైన్స్ సంస్థలపై ప్రజల విశ్వాసం క్షీణిస్తుంది, ఇది శాస్త్రీయ ప్రక్రియ పై విశ్వాసం కోల్పోయేలా చేస్తుంది. జర్నల్స్, స్కోపస్ వంటి ఇండెక్సింగ్ సేవలు, విద్యాసంస్థలు అనైతిక ప్రచురణ పద్ధతులను గుర్తించడంలో మరియు అరికట్టడంలో అప్రమత్తంగా ఉండాలి. జర్నల్స్ పత్రికలు తమ పీర్-రివ్యూ ప్రక్రియలలో పారదర్శకతను కొనసాగించాలి. ఆంగ్లంలో అవసరమైన ప్రావీణ్యం లేని వ్యక్తులు పరిశోధనా పత్రాల ప్రచురణ కోసం డబ్బు చెల్లించి విద్యా రంగంలో ఉన్నత స్థానాలు పొందుతుండటం, అనైతిక పద్ధతులను ఆశ్రయించడం నిజంగా ఆందోళనకరం. ఈ పరిస్థితి అకడమిక్ ప్రచురణల నాణ్యతను దెబ్బతీయడమే కాకుండా విద్యావ్యవస్థ సమగ్రతను దెబ్బతీస్తుంది. విద్యా వ్యవస్థలో విద్యా సమగ్రత మరియు నైతిక ప్రవర్తన యొక్క సంస్కృతిని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను విశ్వవిద్యాలయాలు, కీలక సంస్థలు దెబ్బతీస్తున్నాయి. విద్యా సంస్థలు, అక్రిడిటేషన్ సంస్థలు ఇండెక్సింగ్ సేవల మధ్య సహకారం అకడమిక్ పబ్లిషింగ్ కోసం గ్లోబల్ స్టాండర్డ్‌లను స్థాపించడంలో సహాయపడుతుంది. పరిశోధకులు, అధ్యాపకులు విద్యా నిర్వాహకులకు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి అవసరం. ఇందులో వర్క్‌షాప్‌లు, శిక్షణా సెషన్‌లు పరిశోధనా నీతి మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనపై దృష్టి కేంద్రీకరించబడిన వనరులు ఉండాలి. బాధ్యతాయుతమైన పరిశోధన ప్రవర్తనపై విద్యా కార్యక్రమాలు ప్రయోజనకరంగా ఉంటాయి. విద్యా సంస్థలు విద్యా సమగ్రతపై తమ విధానాలు బలోపేతం చేయాలి. సమగ్రత యొక్క సంస్కృతిని పెంపొందించడం ద్వారా, అవసరమైన మద్దతును అందించడం, ఉన్నత ప్రమాణాలు నిలబెట్టడం ద్వారా, విద్యా సంఘం పరిశోధన ప్రచురణల విశ్వసనీయతను కొనసాగించడానికి పని చేయవచ్చు.

**డా. యం, సురేష్ బాబు,**
**అధ్యక్షులు , ప్రజాసైన్స్ వేదిక**

# హోదాపై జాతీయ పార్టీల జలకాలాట

2024, జనవరి 4న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జల్‌శక్తి శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశారు. వాళ్ళు సదరు మంత్రిని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వాలని కోరినట్టు పలు పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'దేశంలోని ఏ ప్రాజెక్టుకు ఇప్పుడు జాతీయ హోదా ఇవ్వడం లేదు. కానీ, ఏదేని పథకం కింద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి దాని అంచనాలో 60 శాతం నిధులు ఇస్తామని షెకావత్ హామీ ఇచ్చారు' అని ప్రకటించడం విడ్డూరం. మన్మోహన్ నేతృత్వంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీ విభజన చట్టంలో భాగంగా తెలంగాణలో కూడా కృష్ణా నదిపైన నిర్మించేటువంటి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశానికి చట్టబద్ధత కల్పిస్తే బాగుండేది. కానీ యూపీఏ ప్రభుత్వం అలా చేయలేదు. ఆ నిర్ణయం తెలంగాణ ప్రజలకు శాపంగా మారింది. నాడు తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తే, రాష్ట్రంలో గెలిచిన నలుగురు బీజేపీ ఎంపీలు నేటికీ రాష్ట్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. వాళ్ళు ఎంపీలుగా గెలిచి ఐదేండ్లు పూర్తికావస్తున్నా రాష్ట్రానికి నిధులు తీసుకురావడం పక్కనపెడితే కనీసం ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయహోదా తీసుకురాలేకపోయారు. 2014లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అప్పటివరకు ఉన్నటువంటి ఏఐబీపీ, ఆర్ఆర్ఆర్ వంటి పథకాలను ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై)గా మార్చింది. పీఎంకే ఎస్‌వై పథకం కింద చిన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులు, డైవర్షన్ కెనాల్స్, ఫీల్డ్ చానెళ్లు, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, చిన్న చిన్న ఎత్తిపోతల పథకాలను నిర్మించేందుకు రాష్ట్రాలకు కేంద్రం నిధులు అందిస్తున్నది. అదేవిధంగా రైతులకు డ్రిప్పులు, స్ప్రింక్లర్లు, రెయిన్‌గన్నులు ఏర్పాటు చేసుకోవడానికి ఈ పథకం ద్వారా సాయం చేస్తున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం నమ్మశక్యంగా లేదు. ఎందుకంటే పీఎంకేఎస్‌వై పరిధిలో అంత పెద్ద మొత్తంలో నిధులు ఉండవనేది



జగమెరిగిన సత్యం. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన చూసిన తర్వాత నేను ఒక్కసారిగా పదేండ్లు వెనక్కి వెళ్లాను. పద్నాలుగేండ్ల సుదీర్ఘ పోరాటాల అనంతరం 2014లో తెలంగాణ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నేరవేరింది. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నాతో పాటు ఎంతోమంది ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరిగెత్తించేందుకు తమ వంతు కృషిచేశారు. తత్ఫలితంగానే రాష్ట్రాన్ని పాలించమని తెలంగాణ ప్రజలు రెండోసారి కేసీఆర్ నాయకత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలబెట్టారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కేసీఆర్ నేతృత్వంలో జరిగిన రాష్ట్రాభివృద్ధికి నిదర్శనం. అయితే ఇప్పుడు ప్రాజెక్టులు-వాటి జాతీయ హోదా విషయమై చర్చిద్దాం. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లలో దేశంలో ఇప్పటివరకు మంజూరైన జాతీయ ప్రాజెక్టులు 17. అందులో పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ముూకశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రెండేసి జాతీయ ప్రాజెక్టులు, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, యూపీ, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఏపీ, అసోం, కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కో జాతీయ ప్రాజెక్టు మంజూరైంది. హిమాచల్/ ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఒక ఉమ్మడి జాతీయ ప్రాజెక్టు మంజూరైంది. దేశంలో 28 రాష్ట్రాలుంటే 11 రాష్ట్రాల్లో మాత్రమే జాతీయ ప్రాజెక్టులున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ మొదలు అప్పటి కేంద్ర జలవనరుల శాఖమంత్రులు ఉమాభారతి, నితిన్ గడ్కరీ, గజేంద్ర షెకావత్ దాకా రాష్ట్రంలోని ఏదేని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని చాలాసార్లు విన్నవించుకున్నాం. సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలసి అనేకసార్లు లేఖలు రాశాం. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మోదీకి ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. అయినా మా విన్నపాలను కేంద్ర ప్రభుత్వం చెవికెక్కించుకోలేదు. ఒక్క తెలంగాణకే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ఏదేని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని పోరాటం చేసిన ఘనత ఉద్యమ నాయకుడైన కేసీఆర్‌ది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి పలు పథకాలను రూపొందించింది. పరాయి పాలనలో జరిగిన అన్యాయాన్ని సవరించడానికి అప్పటి ప్రభుత్వం తీవ్రంగా శ్రమించింది. కేసీఆర్ నేతృత్వంలో నాతో పాటు అప్పటి ఎంపీలందరం కలిసి కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా దక్కవలసిన వాటా కోసం పార్లమెంటులో పెద్ద ఎత్తున పోరాటం చేశాం. చాలాసార్లు పార్లమెంటును సాగకుండా చేసిన సందర్భాలున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం 2014 తర్వాత ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని చెప్పుకొంటూనే ఎన్నికలు వచ్చిన రాష్ట్రంలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తూ లబ్ధి పొందే ప్రయత్నం చేసింది. 2021లో ఉత్తరప్రదేశ్‌లోని సరయూనహర్ ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ హోదా కల్పించింది. అనంతరం 2022లో యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరుగగా యోగి సర్కార్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. యూపీలో ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి అధికారంలోకి వచ్చిన బీజేపీ కర్ణాటకలోనూ అదే ఫార్ములాను పాటించింది. అందులో భాగంగానే కర్ణాటకలోని అప్పర్‌భద్రా ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తున్నట్టు ప్రకటించి ఎన్నికలకు పోయింది. అయితే ఇక్కడ బీజేపీ బొక్కబోర్లా పడ్డది. అయినప్పటికీ తాజాగా జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో ఇదే ఫార్ములాను బీజేపీ మరోసారి నమ్ముకున్నది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు లబ్ధి చేకూరేవిధంగా 'ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్' ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి ఎన్నికల బరిలో దిగింది. తత్ఫలితంగా బీజేపీ ఆయా రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకున్నది. ఇదిలా ఉంటే.. 2024 జనవరి 4న విలేకరుల సమావేశంలో అసలు విషయం బయటపడింది. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ 'దేశంలోని ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం' లేదని చెప్పినప్పుడు ఒక విలేకరి కర్ణాటక ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటక ప్రాజెక్టుకు ప్రకటించిన జాతీయ హోదాను వెనక్కితీసుకున్నామని ఆ సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సమక్షంలో ప్రకటించడం విడ్డూరం.

# వైసీపీ కు రాజ్యసభ గండం

విశాఖపట్టణం, జనవరి 10,ప్రజాపాలన ప్రతినిధి : గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వైసీపీకి ఝలక్ ఇచ్చింది. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించింది. నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించినా.. సంఖ్యా బలం లేకున్నా ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని టీడీపీ దక్కించుకుందివైపీలో వైసీపీకి మరో కొత్త సవాల్. పార్టీ ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన అనివార్య పరిస్థితి. ఎందుకంటే మార్చిలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఏప్రిల్ 2 నాటికి ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యులు రిటైర్ అవుతున్నారు. వారి స్థానంలో కొత్త వారి నియామకానికి మార్చిలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ మూడు స్థానాలు వైసీపీకి వస్తాయా? రావా? అన్నది అనుమానమేగత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వైసీపీకి ఝలక్ ఇచ్చింది. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించింది. నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించినా.. సంఖ్యా బలం లేకున్నా ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. ఏకంగా వైసీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతును పొందింది. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో సైతం అదే రిపీట్ అయ్యే అవకాశం ఉంది. రాజ్యసభలో ఏపీకి చెందిన సీఎం రమేష్, కనక మేడల రవీంద్ర కుమార్, వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి రిటైర్ అవుతున్నారు. వీరి స్థానంలో మరో ముగ్గురిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నికలు మార్చిలో జరుగనున్నట్లు తెలుస్తోంది.ఏపీ అసెంబ్లీలో 175 ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఎమ్మెల్యేలందరినీ మూడుగా విభజిస్తారు. ఒక్కో రాజ్యసభ సీటు గెలవడానికి 59 మంది సభ్యుల మద్దతు తప్పనిసరి. ఈ లెక్కన ఈ మూడు స్థానాలు వైసిపి గెలుచుకోనుంది. కానీ ఇక్కడే టిడిపి మరోసారి గేమ్ ప్లే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒక్కో రాజ్యసభ స్థానానికి టిడిపి పోటీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి అసెంబ్లీలో బలం 23. కానీ అందులో నలుగురు పార్టీ ఫిరాయించారు. అదే సమయంలో వైసీపీ నుంచి నలుగురు టీడీపీలో చేరారు. ప్రస్తుతం టిడిపికి 23 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. రాజ్యసభ సీటు గెలవాలంటే ఆ పార్టీకి మరో 36 మంది అవసరం.వైసిపి పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చుతోంది. దాదాపు ఆ సంఖ్య 80 వరకు ఉంటుందని ఒక అంచనా. ఇప్పటికే రెండు జాబితాలను ప్రకటించారు. మూడో జాబితా వెల్లడి కానుంది. 30 నుంచి 40 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు జగన్ మొండి చేయి చూపనున్నారు. వీరంతా జగన్ కు వ్యతిరేకంగా మారడం ఖాయం. సరిగ్గా ఇదే సమయంలో రాజ్యసభ ఎన్నికలు వస్తే మాత్రం.. బాధిత ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసే అవకాశం ఉంది. అటు చంద్రబాబు సైతం ఆర్థికంగా బలమైన అభ్యర్థిని బరిలో దించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రలోభాలు కూడా తీవ్ర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. అటు ఎమ్మెల్యేల పదవీకాలం నెలరోజుల వ్యవధిలో ముగియనుండడంతో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉంది. అందుకే వైసీపీకి ఇది క్లిష్ట సమయం. ఎన్నికల ముంగిట రాజ్యసభ స్థానాన్ని పోగొట్టుకుంటే మాత్రం దాని ప్రభావం సార్వత్రిక ఎన్నికలపై పడుతుంది. మరి జగన్ ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తారో చూడాలి.

# వై.యస్.ఆర్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సదస్సు



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి: వై.యస్.ఆర్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ప్రియతమ నేత, లివై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంఛార్జి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వర్యులు మరియు కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ తోట నరసింహం గారు యువనాయకులు తోట శ్రీరాం, గండేపల్లి మండల వై.యస్.ఆర్. పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సదస్సు లో సమరశంఖం పూరించిన – శ్రీ తోట నరసింహం, ఆత్మీయ సదస్సు కు తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు. ఈ సందర్భంగా శ్రీ తోట నరసింహం గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తాను ముఖ్యమంత్రి అయిన తరువాత దఫా దఫాలుగా పెన్షన్ 3000 రూపాయలకు పెంచుతానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి అయిన తరువాత పెన్షన్ ను దఫా దఫాలుగా పెంచుతూ 3000 రూపాయలు చేశారని, గతంలో ఏ ప్రభుత్వము ఈ విధంగా పెన్షన్ 3000 రూపాయలు ఇవ్వలేదని, గతంలో అయితే 65 ఏళ్లు నిండితే గాని పెన్షన్ వచ్చేది కాదని కానీ ఇప్పుడు 60 ఏళ్లకే పెన్షన్ వస్తుందని, అలాగే గతంలో పెన్షన్ కోసం పంచాయతీ కార్యాలయాలకు వెళ్ళి ఎక్కువసేపు వేచి ఉండాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వాలంటీర్ల సహకారంతో ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాత మరియు కొత్త పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పేదవారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని ఎన్నికల ముందు చెప్పారని జగన్ గారు చెప్పిన మాటను విని తెలుగుదేశం పార్టీ హేళన చేసిందని, కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చెప్పినట్టుగానే తాను ముఖ్యమంత్రి అయిన తరువాత పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వమూ విద్యార్థులకు ఈ విధంగా ట్యాబులు పంపిణీ చేయలేదని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు విద్యార్థులు కింది స్థాయి నుంచే సాంకేతికతపై పట్టు సాధించేలా ముందుచూపుతో ట్యాబ్‌లను అందిస్తూ విద్యార్థుల దీర్ఘకాల ప్రయోజనాలకు పెద్దపీట వేశారని ఈ ట్యాబ్ ల ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సంక్షేమ అభివృద్ధి పాలనకు, శ్రీ తోట నరసింహం గారి నాయకత్వానికి ఆకర్షితులై జనసేన టిడిపి పార్టీల నుండి వైయస్సార్ కాంగ్రెన్ పార్టీలోకి చేరారు...ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పనులు చేసానని జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు నన్ను ఎంతగానో అధరించారని అన్నారు. తిరిగి జగ్గంపేట నుంచి పోటీ చేయటం చాలా సంతోషంగా ఉంది అని చెప్పారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. గండేపల్లి మండలం లో లిఫ్ట్ లు కావాలని, గుర్రంపాలెం, యర్రమపాలెం 29000 వేల ఎకరాలు నీళ్ల అందించామని, 2024 లో గెలిచి గండేపల్లి లిఫ్ట్ తీసుకురాడానికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమం లో భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగించి.

# కాంగ్రెస్ గూటికి కాపు రామచంద్రారెడ్డి



అనంతపురం, జనవరి 10,ప్రజాపాలన ప్రతినిధి :వైసీపీలో టికెట్ దక్కని వాళ్లకి కాంగ్రెస్ లో తలుపు తెరుచుకుంటున్నాయి. జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ఊపిరి పోసుకొనేలా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక సమీకరణాల నేపథ్యంలో రాష్ట్రంలో చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు లేవని తేల్చేశారు. అందులో అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ముందు వరసలో ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు వైఎస్ఆర్సిపీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి వెంట వచ్చిన నేతగా గుర్తింపు ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాపు రామచంద్ర రెడ్డి కి టికెట్ ఇవ్వటం కుదరదు అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలపడంతో కాపు రామచంద్ర రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు.తాడేపల్లి సీఎంవో కార్యాలయం నుంచి బయటకు వచ్చి సీఎం క్యాంప్ ఆఫీసుకు సెల్యూట్ చేశారు. జగన్మోహన్ రెడ్డి నమ్మించి గొంతు కోశారని సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అనంతరం వైఎస్ఆర్సిపీకి రాజీనామా చేస్తున్నట్లు కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి, తన భార్య కాపు భారతి రెడ్డి రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పోటీలో ఉంటాం అని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే వారు స్వతంత్రులుగా పోటీ చేస్తారా లేక ఏదైనా వేరే పార్టీ నుంచి పోటీ చేస్తారని రాష్ట్రంలో ఆసక్తి నెలకొంది. దీనికి అనుగుణంగానే వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరటం వైయస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కాపు రామచంద్ర రెడ్డికి కలిసి వచ్చింది. రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి, భార్య కాపు భారతి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగేందుకు గ్రౌండ్ వర్క్ చేస్తూ వస్తున్నారు. ఈ రోజు కాంగ్రెస్ సీనియర్ నేత సీడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి సొంత ఊరు అయిన నీలకంఠాపురంకు కాపు రామచంద్ర రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. నీలకంఠాపురంలోని నిలకంఠేశ్వర ఆలయంలో కాపు రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీడబ్ల్యూసీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘువీరారెడ్డితో రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. జగన్మోహన్ రెడ్డిని నమ్మినందుకు తనకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని రఘువీరారెడ్డితో తన ఆవేదనను వ్యక్తం చేసినట్లు సమాచారం. కాపు రామచంద్రారెడ్డి రఘువీరారెడ్డిని కలవడంతో రానున్న ఎన్నికల్లో కాపు రామచంద్రారెడ్డి దంపతులు షర్మిల నాయకత్వంలో రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గలనుంచి నుంచి పోటీ చేస్తానని గట్టిగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# గుడ్లవల్లేరు మండలంలో గడప గడపకు తెలుగు దేశం



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం గుడ్లవల్లేరు మండలంలోని చిత్రం మరియు పెంజంద్ర గ్రామాల్లో గుడివాడ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము పర్యటించారు.మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎంఎల్ఏ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లు కలసి ఇంటింటికి వెళ్ళి అధినేత చంద్రబాబు నాయుడు అందించబోతున్న సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, చంద్రబాబు నాయకత్వానికి మద్ధతుగా నిలవాలని కోరారు. తొలుత స్థానిక నాయకులు, ప్రజలు, ప్రత్యేకంగా మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకగా వెనిగండ్ల, రావి, బూరగడ్డ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా గ్రామాల్లో పర్యటించగా, టిడిపి ప్రముఖులు జంగం మోహనరావు, అడుసుమిల్లి చిట్టిబాబు, పొట్లూరి రవి, కొడాలి రామరాజు, చిట్టిబాబు, బొప్పన శివప్రసాద్, తోట మల్లి, వల్లభనేని రంగబాబు, పిచ్చేశ్వరావు, ప్రభాకరావు మరియు వెనిగండ్ల సైన్యం, స్థానికులు పాల్గొన్నారు.

# ఇర్రిపాక శివాలయం వద్దభక్తజన సందోహంతో కోటి మట్టి శివలింగాల తయారీ

### పర్యవేక్షిస్తున్న జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 8: జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరన వేంచేసి వన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా కుంభాభిషేకం కోసం కోటి మట్టి శివలింగాల తయారీ జరుగుతున్న విషయం విధితమే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి ఈ కోటి మట్టి శివలింగాల తయారీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి అనేక ప్రాంతాల నుంచి భక్తజనం తండోపతండాలుగా ఇర్రిపాక వస్తున్నారు. వారికోసం జ్యోతుల నెహ్రూ మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం నాడు మట్టి శివలింగాలు తయారీలో అచ్యుతాపురం, జగపతినగరం, శృంగారాయుని పాలెం, గండేపల్లి, తిరుమలాయపాలెం, మల్లవరం, గొల్లలగుంట, మామిడాడ తదితర గ్రామాల నుంచి వందలాదిమంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట కో–ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ శ్రీమతి మణి, తోట సునీత సర్వారాయుడు,బొల్లం రెడ్డి రామకృష్ణ,వల్లేపల్లి సత్యనారాయణ,కోల ఏసుబాబు,కొత్తపల్లి సత్యనారాయణ,నల్లల నాగేశ్వరరావు,పిట్ట అరుణ్,అయినం నాగు పాల్గొన్నారు.

# 7.5 లక్షల రూపాయల చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 10 ప్రజాపాలన ప్రతినిధిపట్టణ పరిధిలో, చెరువు బజార్ నందు శ్రీ సీతారామాలయం దేవాలయానికి శ్రీవాణి ట్రస్టు ద్వారా మంజూరైన 7.5 లక్షల రూపాయల చెక్కును మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, ఆలయ కమిటీ సభ్యులకు రాష్ట్ర ప్రభు త్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షే మ పాలనలో దేవాలయాల అభివృద్ధికి అత్యధిక ప్రా ధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ని యోజకవర్గంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అనంతరం దేవాలయం అ భివృద్ధికి కృషి చేసిన సామినేని ఉదయభానుని కమి టీ సభ్యులు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు






















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్
హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# అయోధ్య రాజకీయం..!



అయోధ్య రామాలయంలో జనవరి 22న రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తాను రావడం లేదని పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద కుండబద్దలు కొట్టి మరీ చెప్పారు. దీని మీద మోడీ భక్తులు సామాజిక మాధ్యమంలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేస్తున్నారు. వస్తే ఎంత రాకపోతే ఎంత అసలు రామాలయం కోసం పూరీ శంకరాచార్య ఏం చేశారంటూ నిలదీస్తున్నారు. రథయాత్ర ని ర్వహించి, బాబరీ మసీదు కూల్చివేత కేసులను ఎదుర్కొన్న ఎల్‌కె అద్వానీకి ఆహ్వానం ఇనస్తానే అసలు కార్యక్రమానికి రావద్దని చెప్పినట్లు నిర్వాహకులు ప్రకటించారు. చిత్రం ఏమిటంటే రామాలయంతో ఎలాంటి సంబం ధంలేని, బాబరీ మసీదు కూల్చివే తను ఖండించిన సీతారాం ఏచూరి, ఇతర పార్టీల నేతలనూ ఆహ్వానిం చారు గానీ రావద్దని చెప్పలేదు. హాజరు కావడం లేదని చెప్పిన వారి మీద ప్రచార దాడులు చేస్తు న్నారు. అద్వానీ (96), మురళీమ నోహర్ జోషి(90) ఏండ్ల పెద్దవారు గనుక వారు వచ్చి ఇబ్బంది పడతారని అందువల్లనే రావద్దని చెప్పామని విమర్శలు చెలరేగిన తరువాత వివరణ ఇచ్చుకున్నారు. తరువాత నష్ట నివారణ చర్యల్లో భాగంగా విశ్వహిందూ పరిషత్ నేతలు ఆహ్వానించినట్లు ప్రకటించారు. కానీ మాజీ ప్రధాని దేవెగౌడకూ 90 ఏండ్లే అయినప్పటికీ ఆయన వయసు రీత్యా రావద్దని నిర్వాహకులు చెప్పలేదు. ఎందుకు అంటే గత అసెంబ్లీ ఎన్నికల తరువాత దేవెగౌడ, కుమారస్వామి పార్టీ జెడిఎస్ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపితో జట్టుకట్టాలని నిర్ణయించింది. అందుకే అయోధ్య రామాలయ రాజకీయం రంజుగా నడుస్తోంది అని చెప్పాల్సి వస్తోంది. ఈ మాట అంటే కొందరు మనోభావాలను ముందుకు తెచ్చుకొని బాధపడితే చేసేదేమీ లేదు. వయసు రీత్యా కదలలేని స్థితిలో వున్నప్పటికీ శుభకార్యాలు జరిగినపుడు ఆహ్వానం పలకడం, వారు రాలేమని చెప్పినపుడు వీలు చూసుకొని రావాలని ఆకాంక్ష వెలిబుచ్చడం మన భారతీయ సంప్ర దాయం. కానీ దాన్ని తుంగలో తొక్కి రావద్దని మేమే చెప్పామని నిర్వాహ కులు చెప్పడాన్ని ఏ సంప్రదాయం అంటారో ఎవరికి వారు నిర్ణయించుకోవచ్చు. రథయాత్ర పేరుతో బిజెపి నేత ఎల్‌కె అద్వానీ నిర్వహించిన కార్యక్రమం అది సృష్టించిన వినాశకర, అవాంఛనీయ ఉదంతాల గురించి తెలిసిందే. వారు వస్తారా లేదా స్పందన ఏమిటో చూడాల్సి ఉంది. ఒకవేళ వారు నిజంగా రాగలిగినా రానిచ్చేవారా అన్న సందేహాలు కూడా వారిని వద్దన్న తరువాత జనంలో తలెత్తాయి. తన దారిని సుగమం చేసుకొనేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన వెంటనే అద్వానీ, ఎంఎ జోషి వంటి వారితో మార్గదర్శక మండలిని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. అది ఇంత వరకు ఒక్కసారి కూడా సమావే శమైన సమాచారంగానీ, ఇచ్చిన మార్గదర్శనం గురించి గానీ ఎవరికీ తెలియదు. గుడులకు పరిమితం కావాల్సిన రాముడిని ఓట్ల కోసం వీధుల్లోకి తెచ్చారు. ఆది శంకరాచార్య ఏర్పాటు చేసిన నాలుగు పీఠాల్లో పూరీలోని గోవర్ధన మఠం ఒకటి. దాని అధిపతిగా ఉన్న స్వామి నిశ్చలానంద సరస్వతి(80)కి కూడా రామాలయ నిర్వాహకులు ఆహ్వానం పంపారు. దాన్ని తిరస్కరించినట్లు స్వామి చెప్పారు, గత వారంలో ఒక టివి ఛానల్‌తో, అదే విధంగా మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో జరిగిన ఒక సనాతన ధర్మ సభకు హాజరై నపుడు విలేకర్లతో మాట్లాడారు. తనకు వంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఒకవేళ హాజరు కావాలని అనుకుంటే తోడుగా గరిష్ఠంగా ఒకరిని మాత్రమే తెచ్చుకోవాలని దానిలో పేర్కొన్నట్లు చెబుతూ ఒక్కరు కాదు వంద మందిని అనుమతించినా ఆ రోజు తాను వెళ్లేది లేదని నిశ్చలానంద చెప్పారు. గతంలో కూడా వెళ్లానని, భవిష్యత్‌లో కూడా అయోధ్య వెళ్లి రాముడిని సందర్శిస్తానని అన్నారు. రాముడి విగ్రహాన్ని శాస్త్ర విధి ప్రకారం ఏర్పాటు చేయాలని ఇప్పుడు అలా జరగడం లేదన్నారు. తమ మఠ పరిధి ప్రయాగ వరకు వుందని అయినప్పటికీ తమ సలహా, మార్గదర్శనం కానీ కోరలేదని చెప్పారు. ఈ పరిణామాల గురించి "నేను ఏ మాత్రం ఆశాభంగం చెందలేదు. ఇతర హిందూ సనాతనుల మాదిరి సంతోషంగా వున్నాను. ప్రత్యేకించి ప్రస్తుత ప్రధాని ఒక లౌకికవాదిగా కనిపించేందుకు తాపత్రయపడటం లేదు. విగ్రహారాధన, హిందూత్వ అంశాలలో అతనెంతో ధైర్యశాలి, వాటి పట్ల గర్వపడతారు. తనను ఒక లౌకికవాదిగా ప్రదర్శించుకొనేందుకు అతనేమీ పిరికివాడు కాదు. అయితే ఒక శంకరాచార్యగా నేను అక్కడికి వెళ్లి ఏం చేయాలి? మోడీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే చప్పట్లు కొట్టి పొగడాలా? అని ప్రశ్నించారు. ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసే ముందు తనను నరేంద్ర మోడీ ఎలా కలిశారో నిశ్చలానంద గుర్తు చేసుకున్నారు. కరోనాకు ముందు యోగి ఆదిత్యనాథ్ ఏడాదికి రెండు మూడు సార్లు కలిసేవారు. విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షుడు దివంగత అశోక్ సింఘాల్ కనీసం 70 సార్లు కలిశారని చెప్పారు. తీర్థ స్థలాలను అభివృద్ధి పేరుతో భోగస్థలాలుగా మార్చుతున్నారు, టూరిజం కేంద్రాలుగా చేస్తున్నారని అన్నారు. ఇదే అంశంపై సోమవారం నాడు మరోసారి నిశ్చలానంద తన వ్యతిరేకతను వెల్లడించారు. చత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 17న ఒడిశా ప్రభుత్వం ప్రారంభించనున్న శ్రీమందిర్ పరికర్మ ప్రకల్ప పథకం గురించి స్పందించారు. పుణ్య స్థలాలను విహార కేంద్రాలుగా మార్చడం అంటే వాటిని విలాస కేంద్రాలుగా మార్చడమే అన్నారు. హోటళ్ల వారు, రవాణా రంగంలో వున్నవారు లబ్ది పొందుతారు తప్ప ఆ కేంద్రాలకు వున్న ప్రత్యేకత తగ్గుతుందన్నారు. ఆ కార్యక్రమానికి తనను ఆహ్వానించారని అయితే వెళ్లాలా లేదా అన్నది ఇంకా నిర్ణయించుకోలేదన్నారు. రామాలయ ప్రతిష్టాపన గురించి చేసిన వ్యాఖ్యల మీద నిశ్చలానందపై కాషాయ దళాలు పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేస్తున్నాయి.

## సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :జగనన్న సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర అని జగ్గంపేట సమన్వయకర్త మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. ఈరోజు జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జగ్గంపేట రాజశేఖరరెడ్డి గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి యువనేత తోట రాంజీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి సంబరాలు జరిపారు. ఈ సందర్భముగా రఘురామ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న నవరత్నాలు జగనన్న పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకోవడం ద్వారా ఉద్భవించినవి అన్నారు. నరసింహం మాట్లాడుతూ, పేదల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, 2024 లో మరొకసారి జగన్మోహన్ రెడ్డి గారికి మద్దతు ఇచ్చి జగ్గంపేటలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. జగ్గంపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేత అత్తులూరు సాయిబాబు, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పెద్దాడ రాజబాబు,మండల సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు, రామకుర్తి జగాలు,కాపవరపు రమణ, భూమాడ గణపతి, సప్పా రఘునాథ్,నీలపల్లి అప్పారావు అంబేద్కర్ వాది, సచివాలయ 2 కన్వీనర్ రెడ్డి భానుప్రతాప్,దత్తి శ్రీనివాసు,మేకా గంగ, యన్ ఆర్ జి గణేష్,వచ్చిపులును వీరబాబు,బోడా విజయకుమార్,రామవరం వైసీపీ నాయకులు రావుల రాజా, గుర్రపాలెం సర్పంచ్ చీపురుపల్లి రాఘవ, గొల్లలగుంటసర్పంచ్ వరుపుల సూరిబాబు,రాజపూడి %ఎజూ్ఎ% నంగన నాని,సాకా రాజ్ కుమార్ మేడిశెట్టి బాలకృష్ణ,జల్లి ప్రవీణ్, ఇసరపు సురేష్, కొల్లు సతీష్, వైభోగుల దుర్గా ప్రసాద్,గొల్లపల్లి ప్రసాద్,ముక్కా నాగు,వడాల బుజ్జిబాబు,తదితరులు...

# కోడి పుంజులకు వయాగ్రా...!



ఏలూరు, జనవరి 10,: ప్రజాపాలన ప్రతినిధి: సంక్రాంతి బరిలో కాలు దువ్వేందుకు కోడిపుంజులు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే ఏపీలోని పలు జిల్లాల్లో అన్ని హంగులతో జోరుగా బరులు సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. ఈసారి విదేశీ పుంజులు పందాల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. జనవరి నెల మొదటి నుంచే సంక్రాంతి కోళ్ల పందాలకు బరులు సిద్ధం చేస్తుంటారు. వందల ఎకరాల్లో బరులు గీస్తూ సకల సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నారు. కోడి పందాల బరి, చుట్టూ వీక్షించేందుకు స్టేజీలు, పార్కింగ్ ఏర్పాట్లు, ఫుడ్ స్టాల్స్, ఇలా సకల హంగులు సిద్ధం చేస్తారు. ఇక బరిలో దిగే కోడి పుంజుల ధరలు ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ పలుకుతున్నాయి. పండుగ దగ్గర్లో వీటి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. లక్షలు పెట్టి కోడి పుంజులు కొని కోట్లలో పందాలు వేయడం గోదావరి జిల్లాల్లో చూస్తుంటాం. కోడి పందాలు చూసేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు గోదావరి జిల్లాలకు క్యూ కడతారుసంక్రాంతి సీజన్ లో పుంజులకు దెరాణిఖెత్ అనే వైరల్ వ్యాధి సోకి వాటిని బలహీనపరిచింది. దీంతో పెంపకందారుల్లో ఆందోళన చెందుతున్నారు. కోడిపుంజులు బలహీనపడకుండా...తెగుళ్ల నుంచి కోలుకునేందుకు వయాగ్రా, షిలాజిత్, విటమిన్ల కాక్టెయిల్‌తో కూడిన ఆహారం అందిస్తున్నారు. వీటితో కోడిపుంజులు తాత్కాలికంగా బలంగా తయారవుతాయి కానీ భవిష్యత్తులో హాని తప్పదని పశువైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వాటిని మనుషులు తింటే వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పెద్ద పండుగ. ముఖ్యంగా ఏపీలోని గోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతాయి. కోళ్ల పందాలు, ఎడ్ల పందాలు, రంగుల హరివిల్లులతో గ్రామగ్రామాన సంబరాలు కన్నుల పండుగగా జరుగుతాయి. సంక్రాంతి వేడుకల్లో కోడి పందాలకు ఓ ప్రత్యేకత ఉంది. సంక్రాంతి మూడు రోజులు ఏపీలోని చాలా జిల్లాల్లో భారీగా కోడి పందాలు నిర్వహిస్తారు. ఈ పందాల్లో వందల కోట్లు చేతులు మారతాయి. సంక్రాంతి రోజుల్లో నిర్వహించే పందాలకు ఏడాది ముందు నుంచే కోడి పుంజులను సిద్ధం చేస్తారు. గోదావరి జిల్లాల్లో రకరకాల పేర్లతో పిలిచే కోడిపుంజులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తుంటారు. బరిలో పోటీ పడే కోళ్లకు ప్రత్యేక ఆహారం కూడా పెడతారు. కోడి పందాల నిర్వహణ చట్టరీత్యా నేరమని పోలీసుల ప్రకటన, అనధికార అనుమతులు ఏటా జరిగే తంతులో భాగమే.కత్తి కట్టి బరిలో దించేందుకు కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. నెమలి, పర్లా, డేగ, కాకి డేగ, కేతువా రంగును బట్టి వివిధ పేర్లతో కోడిపుంజులను పిలుస్తారు. ఈ పుంజులకు బాదం, పిస్తాతో పాటు మాంసం కూడా ఆహారంగా పెడతారు. ఈ పందాల్లో దేశవాళీ పుంజులకు మంచి గిరాకీ ఉంటుంది. సంక్రాంతి పండుగ సమయాల్లో ఈ కోళ్లు లక్షల ధరకు కొనుగోలు చేసి పందాలు వేస్తుంటారు. అయితే ఈ ఏడాది విదేశీ పుంజులు సైతం బరిలో దిగేందుకు కాలుదువ్వుతున్నాయి. విదేశీ జాతులైన పెరు కోడిపుంజులను బరిలో దించేందుకు పందెంరాయుళ్లు సిద్ధమయ్యారు. పెరు జాతి పుంజులు దేశవాళీ పుంజుల కన్నా తక్కువ ఎత్తులో ఉంటాయి. కానీ వేగంలో పెరు జాతి దూసుకుపోతుంది. ప్రత్యర్థి పుంజు దెబ్బకు దొరక్కుండా పోరాడుతుంది. అందుకు ఈసారి పందెంరాయుళ్లు విదేశీ పుంజుల వైపు మొగ్గుచూపుతున్నారు.

## శ్రీ బండి ముత్యాలమ్మను దర్శించుకున్న కొవ్వలి



నరసాపురం, జనవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి): మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ, శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మ వార్లను బుధవారం నరసాపురం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడుకు ఆలయ పాలకవర్గ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొవ్వలి అభిమానులు పాల్గొన్నారు.

# కమలం వ్యూహం...

## ఎవరు తగ్గాలి... ఎవరు నెగ్గాలి

విజయవాడ, జనవరి 10,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన కూటమి కలిసి పని చేస్తున్నాయి. పోటీ చేయబోతున్నాయి. ఈ కూటమికి ఆశీస్సులు ఉండాలని అమిత్ షా , మోదీని సందర్భం వచ్చినప్పుడల్లా పవన్ కల్యాణ్ కోరుతున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ ఎన్డీఏలో ఉన్నారు. బీజేపీ కూడా తాము పవన్ తో పొత్తులో ఉన్నామని చెబుతోంది. కానీ టీడీపీతోమాత్రం పొత్తుల గురించి మాత్రం హైకమాండ్ ను అడగాలంటున్నారు. ఇక్కడ సింక్ కాని విషయం.. బీజేపీ కూటమిలోకి వస్తుందా రాదా అన్నదే. ఇటీవల రెండు రోజుల పాటు విజయవాడలో సమావేశాలు నిర్వహించిన కేంద్ర పెద్దలు అందరి దగ్గర లిఖిత పూర్వక అభిప్రాయాలు తీసుకుని ఢిల్లీకి వెళ్లారు. ఎక్కువ మంది టీడీపీతో పొత్తు మంచిదని చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే ఇక్కడ సమస్య ఉంది. ఏమిటంటే.. పొత్తులు కావాలని బీజేపీ ముందుకు రాదు .. బీజేపీ మనసు తెలుసుకుని టీడీపీనే ముందుకు వచ్చి అడగాలి. ఏపీలో తమను అడిగి మరీ పొత్తులు పెట్టుకోవాలని బీజేపీ నేతలు టీడీపీని డిమాండ్ చేస్తున్నారు. విచిత్రంగా ఉన్న ఈ డిమాండ్ ను బీజేపీ కోర్ కమిటీ సమావేశం తర్వాత సత్యకుమార్ మీడియా ముందు పెట్టారు. తాము జనసేనతో పొత్తులో ఉన్నామని ఆయన చెబుతున్నారు. జనసేన టీడీపీతో వెళ్తోంది కదా అంటే టీడీపీకి తమతో పొత్తు కావాలంటే హైకమాండ్ ను సంప్రదించాలని లేకపోతే పవన్ కల్యాణ్ అయినా టీడీపీతో ఆ మాట చెప్పించాలని సూచించారు. అంటే ఇప్పటి వరకూ పొత్తుల ప్రతిపాదనలు టీడీపీ వైపు నుంచి కానీ బీజేపీ వైపు నుంచి కానీ రాలేదు. బీజేపీ రెడీగా ఉంది కానీ దేశంలో అతి పెద్ద పార్టీగా.. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా.. తమతో పొత్తుల కోసం రావాలని బీజేపీ పిలవదు. అందుకే బీజేపీతో పొత్తులు పెట్టుకోవాలని కోరుకుంటున్న పార్టీలు మా అధిష్టానంతో మాట్లాడాలని సూచిస్తున్నారు. బీజేపీ పొత్తు కోరుకుంటున్నామని టీడీపీ నేతలతో పవన్ కూడా చెప్పించాల్సి ఉండాల్సిందని.. యువగళం వేదిక మీదే బీజేపీతో పొత్తు కోరుకుంటున్నామని పవన్ టీడీపీతో చెప్పించి ఉండాల్సిందని సత్యకుమార్ వ్యాఖ్యానించారు. అంటే బీజేపీ రెడీగానే ఉంది కానీ.. ఇక్కడ కావాల్సింది టీడీపీ చొరవే. ప్రస్తుత రాజకీయాలను చూస్తే తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తులు కోరుకోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీని కలుపుకోవడం వల్ల ఒకటి, రెండు శాతం కూడా ఓట్లు కలసి రావు సరి కదా.. ఇంకా మైనస్ అవుతాయన్న భయం ఉంది. అయితే ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరగడానికి బీజేపీ అండ ఉండాలని టీడీపీ , జనసేన కోరుకుంటున్నాయి. కానీ.. బీజేపీని ఈ కారణంతోనే కూటమిలో చేర్చుకునేందుకు సిద్ధపడటం లేదు. దీనికి కారణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో బీజేపీ అనుబంధం. గత ఐదేళ్లుగా వైసీపీ పార్టీకి రాజకీయంగా.. ప్రభుత్వ పరంగా కేంద్రం పూర్తి స్థాయిలో సహకరించింది. చివరికి రాజధానిని విధ్వంసం చేస్తామన్నా కేంద్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు . ప్రతిఫలంగా వైసీపీ ప్రతి ఒక్క బిల్లుకూ బీజేపీకి మద్దతు తెలిపింది. ఈ క్విడ్ ప్రో కో రాజకీయాలు చేస్తూ.. తాము కూటమిలో ఎలా చేర్చుకోవాలన్న సందేహం టీడీపీ, జనసేనలో ఉన్నాయి. అందుకే కూటమిలోకి రావాలంటే కొన్ని చర్యలు తీసుకోవాలని సంకేతాలు పంపారు. లిక్కర్ స్కాంపై విచారణ, పవన్ కల్యాణ రాసిన ఇళ్ల స్కాం వంటి వాటిపై విచారణలు కోరుకుంటున్నారు. ఏపీలో అవినీతి అనేది బహిరంగరహస్యమని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని వాటికి సాక్ష్యాలు కళ్ల ముందే ఉన్నాయని చర్యలు తీసుకుంటేనే తాము నమ్ముతామన్నట్లుగా టీడీపీ , జనసేన ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీకి కూడా ఇక్కడ డైలమా ఉంది. ఏపీలో ఏదో ఓ పార్టీతో పొత్తు పెట్టుకుంటే మరో పార్టీ వ్యతిరేకం అవుతుంది. ఆ పార్టీ ఇండియా కూటమి వైపు వెళ్లదని గ్యారంటీ లేదు. అందుకే రెండు పార్టీలతోనూ బీజేపీ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. కానీ ఎన్నికలకు ముందు పొత్తులు పెట్టుకోవడానికే రెడీ అయినట్లుగా తెలుస్తోంది. వైసీపీ కూటమిలో చేరడనికి అంగీకరించదు. మద్దతు ఇవ్వడం వరకూ సిద్ధమే. ఆ పార్టీకి బీజేపీ ముఖ్యం కాదు..కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ముఖ్యం. రేపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతారు. అంతే కానీ వ్యతిరేకించే అవకాశం ఉండదు. ఆ పార్టీ పరిస్థితి అలాంటిది. అందుకే ఓ పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉండాలని బీజేపీ గట్టిగా అనుకుంటోంది. గతంలో ఎన్డీఏలో చేరిన పార్టీ.. వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నందున టీడీపీని కూటమిలో పెట్టుకోవాలన్న ఆలోచనకు వచ్చినట్లుగా తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

